www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 144 | హైదరాబాద్ | మంగళవారం | 12-08-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్

## రాష్ట్ర ముఖ్య నేతలు అవమానిస్తున్నారు



**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో భట్టి విక్రమార్క హామీ ఇచ్చారని, ఇది వాస్తవమని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అయితే ఆ హామీని అధిష్ఠానం అమలుచేయలేదని వాపోయారు. ఈ విషయంలో తనను రాష్ట్రంలోని ముఖ్య నేతలే అడ్డుకుంటూ అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇందులో వాస్తవాన్ని ప్రజలకు వివరించిన భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, ప్రభుత్వం అవినీతిరహిత పాలనను అందించాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నానన్నారు. తెలంగాణ సమాజం ఆకాంక్షలు నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆకాంక్షించారు.


# కృష్ణా రివర్‌లో ఏపీ పెత్తనం.. బోర్డులో తెలంగాణ అధికారులేరి?

- 1 ఈఈ, 4 ఏఈఈ పోస్టులు ఖాళీ
- భర్తీపై దృష్టి సారించని తెలంగాణ
- బోర్డు ఏపీకి వెళ్తుందని ప్రచారం
- రాష్ట్ర అధికారుల విముఖత
- ఆంధ్రోళ్లతో నింపేలా పావులు
- రాష్ట్రానికి నష్టమంటున్న ఇంజినీర్లు

**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ)లో ఏపీ పెత్తనమే కొనసాగుతున్నది. బోర్డులో తెలంగాణకు సంబంధించిన పోస్టులన్నీ సుదీర్ఘకాలం నుంచి ఖాళీగా ఉన్నా, వాటి భర్తీకి ప్రభుత్వం

..మిగతా 2లో




## ప్రజాపాలన అంటే ఇదేనా..?

- కలెక్టర్ ఎదుటే దారుణం
- దివ్యాంగుడిని ఈడ్చి వీల్‌చైర్ నుంచి పడేసిన కానిస్టేబుల్
- ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం.. "ప్రజాపాలన అంటే ఇదేనా?" ప్రశ్న
- బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్



2

## ఆయిల్ ఫార్మ్ పంట రహస్యం చెప్పిన సీతక్క

- ఆయిల్ ఫార్మ్ పంటకు ప్రత్యేక గ్యారంటీ.. రైతులకు లాభాలు
- మహిళలు, యువత కోసం ప్రభుత్వ ప్రత్యేక పథకాలు
- ములుగులో త్వరలో ఐటీ కంపెనీ శంకుస్థాపన
- పర్యాటక కేంద్రాల అభివృద్ధికి మంత్రి తుమ్మల హామీ



2

# సర్వహంగులతో 'రేవంత్ అతిథిగృహం'..

### ఆగమేఘాలపై సాగుతున్న భవన నిర్మాణ పనులు

- ఇప్పటికే మూడు రెట్లు పెరిగిన వ్యయం
- చాలా అతిథి గృహాలున్నా కొత్తది ఎందుకు?
- ఇందిరమ్మ ఇండ్లకు మాత్రం నిధుల కొరత
- మంజూరైన ఇండ్లనూ రద్దుచేస్తున్న వైనం
- అతిథిగృహ ఆర్భాటంపై విమర్శల వెల్లువ



**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

ఓ వైపు పేదలకు మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను రకరకాల సాకులు చెప్తూ రద్దు చేస్తున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం... అతిథి గృహం పేరుతో అవసరం లేకున్నా చేపట్టిన సీఎం క్యాంపు కార్యాలయం నిర్మాణ పనులు మాత్రం ఆగమేఘాలపై చేస్తున్నది. భవనానికి ఇంకా ఎలాంటి అదనపు హంగులు కల్పించాలి? అదనంగా ఎన్ని నిధులు అవసరమవుతాయి? అతిథిగృహం ఎప్పటిలోగా అందుబాటులోకి రావొచ్చు? అనే అంశాలపై ఇటీవల ఓ నిపుణుల కమిటీని కూడా ఏర్పాటు చేయడం గమనార్హం. ఎంతో కాలంగా సీఎం అధికారిక నివాసంగా ఉన్న ప్రగతిభవన్‌ను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉప ముఖ్యమంత్రి, మరో మంత్రి నివాసాలకు ఉపయోగిస్తున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన కొత్తలో రేవంత్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం కోసం వివిధ

..మిగతా 2లో

## రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

- ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్
- ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు



2

## మెట్రో ఆటోమేటెడ్ పార్కింగ్ రెడీ..

- మొత్తం 10 పార్కింగ్ అంతస్తులు, సినిమా థియేటర్లు
- దేశంలోనే తొలి ఆటోమేటెడ్ పార్కింగ్ కాంప్లెక్స్
- ప్రభుత్వ శాఖల అనుమతి లభించగానే ప్రారంభం
- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి



3

## దరఖాస్తులు తప్పితే దమ్మిడీ ఇచ్చింది లేదు..

- ఆగష్టు 13తో రైతు బీమా గడువు పూర్తి
- ప్రీమియం చెల్లిస్తే ఆగస్ట్ 14 నుంచి కొత్త పాలసీ
- రైతులు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి
- తిక్కలోడు తిరనాళ్లకు పోతే అంటూ కేటీఆర్ కౌంటర్



2

# విమర్శలను తిప్పికొట్టాలి

- అసెంబ్లీలో కాళేశ్వరం, బనకచర్లపై గళం విప్పాలి
- ఎమ్మెల్యేల అర్హతపై స్పీకర్ పై ఒత్తిడి పెంచాలి
- బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎండగట్టాలి
- బనకచర్ల, ఎమ్మెల్సీల అనర్హతపై సుప్రీంకోర్టుకెళ్లాలి
- బీసీరిజర్వేషన్లపై పోరాట పంథ
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేటీఆర్, హరీష్ రావుతో పాటు సీనియర్ నేతలతో భేటీ



**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ నేతలకు పిలుపు నిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇంకా రాద్ధాంతం చేస్తున్నారని, మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పియర్స్ కు మరమ్మతులు చేయకుండా రైతులకు అన్యాయం చేస్తున్నారని దీనిపై కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని, విస్తృతంగా ప్రజలకు వివరించాలని సూచించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో సోమవారం మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తో భేటీ అయ్యారు. రాజకీయాలు, బీసీ రిజర్వేషన్లు, కాళేశ్వరం కమిషన్ రిపోర్టు, బనకచర్ల ప్రాజెక్టు పై సుదీర్ఘంగా చర్చించారు. నేతలకు దిశానిర్దేశం చేశారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై కూలంకుషంగా చర్చించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ పార్టీ

..మిగతా 2లో

## దేశ స్థాయిలో తెలంగాణ గౌరవం నిలబెట్టాలి

- దేశస్థాయిలో తెలంగాణ గౌరవం నిలబెట్టే పిలుపు
- సివిల్స్ మెయిన్స్ అభ్యర్థులకు ఆర్థిక సహాయం
- ఐఏఎస్ సేవలు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలి
- నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేయాలని సూచన




**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ గౌరవాన్ని దేశ స్థాయిలో నిలబెట్టేందుకు యువత కృషి చేయాలని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్రానికి బలమైన మానవ వనరులు అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సివిల్స్ - 2025 మెయిన్స్ కు

..మిగతా 2లో

# దరఖాస్తులు తప్పితే దమ్మిడీ ఇచ్చింది లేదు..

- ఆగస్టు 13తో రైతు బీమా గడువు పూర్తి
- ప్రీమియం చెల్లిస్తే ఆగస్ట 14 నుంచి కొత్త పాలసీ
- రైతులు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి
- తిక్కలోడు తిరనాళ్లకు పోతే అంటూ కేటీఆర్ కౌంటర్



**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

'రైతు బీమా' పథకం పునరుద్ధరణకు గడువు దగ్గరపడింది. 202425 బీమా గడువు ఆగష్టు 13తో ముగుస్తుండగా.. 202526కి ప్రీమియం చెల్లిస్తే ఈ నెల 14 నుంచి కొత్త పాలసీ అమల్లోకి వస్తుంది. రైతు బీమా పథకంలో చేరే రైతులు స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ డిక్లరేషన్) తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంది. రైతులు తమతో పాటు నామినీకి చెందిన ఆధార్ కార్డు, పట్టా పుస్తకం దరఖాస్తుకు జతచేసి స్వయంగా వ్యవసాయశాఖ అధికారులకు ఇవ్వాలి. అర్జీలకు మరో మూడు రోజులే గడువు ఉండడంతో.. రైతులు తమ పనులు మానుకుని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రభుత్వంపై కౌంటర్ వేశారు. కాంగ్రెస్ పాలనలో పథకాల కోసం ప్రజలు పదే పదే దరఖాస్తు చేసుకోవడానికే సరిపోతుందని, ఒక్క పథకమూ అమలు కావడం లేదన్నారు.

'తిక్కలోడు తిరనాళ్లకు పోతే ఎక్కా, దిగా సరిపోయిందని.. అసమర్ధ, అవివేక కాంగ్రెస్ పాలనలో పథకాల కోసం ప్రజలు పదే పదే దరఖాస్తు చేసుకోవడానికే సరిపోతుంది తప్ప ఒక్క పథకమూ నిర్దిష్టంగా అమలు కావడం లేదు. భూమిని నమ్ముకున్న రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షలు ఆ కుటుంబానికి అందించే రైతుబీమా పథకం 2018 నుండి కేసీఆర్ గారి ప్రభుత్వం అమలుచేస్తూ వస్తున్నది. పథకం ప్రారంభించినప్పటి నుండి 2023 డిసెంబర్ వరకు 1,11,320 రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.5,566 కోట్ల పరిహారం అందించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబీమా ప్రీమియం చెల్లించకుండా జాప్యం చేయడం మూలంగా వేలాది మంది రైతు కుటుంబాలు బీమా సాయం కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రతి ఏటా ఆగస్టు 14తో రైతుబీమా ప్రీమియం గడువు ముగుస్తుంది. దీంతో ప్రభుత్వం ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించి రెన్యువల్ చేయడం ఆనవాయితీ. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గడువు దగ్గరకు వచ్చిన తర్వాత రైతుబీమా కోసం రైతు స్వయంగా స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ డిక్లరేషన్) పత్రం అందజేయాలని, తనతో పాటు నామినీ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు అందజేయాలని నిబంధన పెట్టారు' అని కేటీఆర్ మండిపడ్డారు.

'రైతుబీమా రెన్యువల్‌కు కేవలం మూడు రోజుల గడువు మాత్రమే ఉన్నది. ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా నడుస్తున్నాయి. ఎరువులు దొరక్క రైతులు చెప్పులు, బుక్కులు లైన్లో పెట్టి పడిగాపులు కాస్తున్నారు. ఇలాంటి కీలక సమయంలో రైతుబీమాకు తిరిగి స్వయంగా రైతులు దరఖాస్తు చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం మూర్ఖత్వం. గతంలో చేసినట్లే రైతుబీమా రెన్యువల్ చేయాలి. దరఖాస్తు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నది. కాంగ్రెస్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ప్రతిపక్షాలు, ప్రజలు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు.. ఎవరి మీద విసురుతారో తెలియని పరిస్థితి నెలకొంది. దండగమారి కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు తప్పితే సామాన్యులకు ఈ సర్కారు దమ్మిడీ విదిల్చింది లేదు. బోగస్ మాటలు, బ్రోకర్ వేషాలు తప్ప 20 నెలల కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు, తెలంగాణకు ఒరిగిందేమీ లేదు. జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# ఆయిల్ ఫార్మ్ పంట రహస్యం చెప్పిన సీతక్క

- ఆయిల్ ఫార్మ్ పంటకు ప్రత్యేక గ్యారంటీ.. రైతులకు లాభాలు
- మహిళలు, యువత కోసం ప్రభుత్వ ప్రత్యేక పథకాలు
- ములుగులో త్వరలో ఐటీ కంపెనీ శంకుస్థాపన
- పర్యాటక కేంద్రాల అభివృద్ధికి మంత్రి తుమ్మల హామీ



**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

ములుగు జిల్లా మంజీరా ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి సీతక్క రైతులకు ఆయిల్ ఫార్మ్ పంట ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఆయిల్ ఫార్మ్ సాగుతో రైతులు మంచి లాభాలు పొందవచ్చు. 10 ఎకరాల భూమి ఉన్న రైతులు కనీసం ఐదు ఎకరాలలో ఈ పంటను సాగు చేయాలి. ఈ పంటకు ఉన్న గ్యారంటీ మరే పంటకు లేదు" అని తెలిపారు.

రైతుల భారం తగ్గించేందుకు సబ్సిడీతో ఒక్కో మొక్కను రూ.25కే అందిస్తున్నామని ఆమె వివరించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల మేలుకోరే ప్రభుత్వం. రైతులకు దేశంలో ఉచిత కరెంట్ ఇచ్చిన మొదటి రాష్ట్రం మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి కాంగ్రెస్ ప్రభుత్వమే. అలాగే దేశంలోనే మొదటిసారి రూ.70 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినది కూడా కాంగ్రెస్" అని గుర్తుచేశారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళలకు వడ్డీ లేకుండా రుణాలు, యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్భయ పథకం కింద ఎంపికైన 10 జిల్లాలలో ములుగు జిల్లా కూడా చోటు దక్కించుకుందని, త్వరలోనే జిల్లాలో ఐటీ కంపెనీ శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. ఈ నెల 18న మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసి, శాశ్వత భవనం ఏర్పాటుకు పునాది వేస్తారని వెల్లడించారు. వ్యవసాయ శాఖ రాష్ట్రవ్యాప్తంగా పంటలను పండుగలా చేసేందుకు కృషి చేస్తోందని మంత్రి అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, "ములుగు జిల్లా ఎప్పటి నుంచో రైతులకు జీవనాధారమైన ప్రాంతం. నేను 40 సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నా ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోలేదు" అని చెప్పారు. ఉగాది రోజున మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆయిల్ ఫార్మ్ ప్రారంభోత్సవం జరుగుతుందని తెలిపారు.

"ములుగు జిల్లాలో పర్యాటకాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తాం. కర్రిగుట్ట ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా మార్చుతాం. అలాగే తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఆయిల్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం" అని మంత్రి తుమ్మల అన్నారు.

# దేశ స్థాయిలో తెలంగాణ గౌరవం నిలబెట్టాలి

మొదటిపేజీ తరువాయి





ఎంపికైన 178 మంది అభ్యర్థులకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సివిల్స్ - 2024 విజేతలకు సన్మాన కార్యక్రమం కూడా జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐఏఎస్ అధికారుల సేవలు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని సూచించారు. తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు మెయిన్స్‌లో విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. "నిబద్ధతతో పనిచేసే వ్యక్తులు చరిత్రలో నిలుస్తారు. అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరతాయి. పేదల జీవితాల్లో మార్పులకు కారణమవుతేనే మన జీవితానికి సార్థకత ఉంటుంది. మీ ముందున్న ప్రతి సవాల్ సమాజాభివృద్ధి కోసం ఉండాలి" అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# కృష్ణా రివర్‌లో ఏపీ పెత్తనం.. బోర్డులో తెలంగాణ అధికారులేరి?

మొదటిపేజీ తరువాయి




చొరవ చూపడం లేదు. బోర్డు విశాఖకు తరలుతుందన్న ఉద్దేశంతో రాష్ట్ర అధికారులు బోర్డులోకి వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. ఇదే అదునుగా ఏపీకి అనుకూలంగా బోర్డు పావులు కదుపుతున్నట్టు తెలుస్తున్నది. బోర్డులో ఖాళీ పోస్టులన్నింటినీ ఏపీ అధికారులతో నింపేందుకు సన్నద్ధమవుతున్నదని విశ్వసనీయ సమాచారం. విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీ, వివాదాల పరిష్కారానికి రివర్ బోర్డులు ఏర్పాటయ్యాయి. ఈ బోర్డుల్లో చైర్మన్, మెంబర్ సెక్రటరీ, ఇద్దరు మెంబర్లను కేంద్రం నియమిస్తుంది. మిగతా బోర్డు సెక్రటేరియట్‌లో ఇరు రాష్ట్రాల నుంచి ఎస్ఈలు, ఈఈలు, డీఈఈ, ఏఈఈలు సమాన నిష్పత్తిలో నియమించుకుంటారు.

కేఆర్ఎంబీలో 2 ఎస్ఈ (సూపరింటెండెంట్ ఇంజినీర్), 4 ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), 6 డీఈఈ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్), 10 ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) పోస్టులు మొత్తం 22 ఉన్నాయి. ఆ పోస్టులను ఇరు రాష్ట్రాలకు సంబంధించిన అధికారులతో సమాన నిష్పత్తిలో భర్తీ చేయాలి. ఇవి గాకుండా ఎలక్ట్రికల్ ఇంజినీర్, అకౌంట్స్ ఆఫీసర్, సూపరింటెండెంట్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులున్నాయి. అయితే ఏపీకి సంబంధించిన 50% పోస్టులన్నీ ఆ రాష్ట్ర అధికారులతో భర్తీ చేశారు. ప్రస్తుతం తెలంగాణకు సంబంధించి 50% కోటాలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఒక ఈఈ పోస్టు ఇప్పటికీ ఖాళీ ఉన్నది. వచ్చేనెలలో మరో ఈఈ పోస్టు ఖాళీ కానున్నది. 5 ఏఈఈ పోస్టుల్లో ఒక్క ఏఈఈ మాత్రమే ఉండగా, నాలుగు పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఉన్న ఆ ఒక్క ఏఈఈ పదవీకాలం వచ్చే నెలతో ముగియనున్నది. దీంతో ప్రస్తుతం బోర్డులో కీలక వ్యవహారాలన్నీ ఏపీ అధికారులే చక్కబెడుతున్నారు. బోర్డులో తెలంగాణ గొంతుకను, అభిప్రాయాలను బలంగా వినిపించే అనుభవజ్ఞులు లేకుండాపోయారు.

**ఏపీ అధికారులతో భర్తీకి కుయుక్తులు**

తెలంగాణ కోటాకు సంబంధించిన పోస్టుల భర్తీకి ఆసక్తి ఉన్న ఉద్యోగుల నుంచి తెలంగాణ రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ ఇప్పటికే గత మార్చి నుంచి దాదాపు 4 దఫాలుగా దరఖాస్తులను కోరింది. అయితే, కేఆర్ఎంబీలోకి డిప్యుటేషన్‌పై వెళ్లేందుకు రాష్ట్ర ఇరిగేషన్ ఉద్యోగులెవరూ ఆసక్తి చూపడం లేదు. కేఆర్ఎంబీని త్వరలోనే ఏపీకి తరలిస్తారనే ప్రచా రం కొనసాగుతున్నది. ఒకవేళ అదే జరిగితే ఏపీకి వెళ్లి విధులు నిర్వర్తించాల్సి వస్తుందనే కారణంతో ఎవరూ ముందుకు రావడంలేదని తెలుస్తున్నది. బోర్డులో పనిచేసే అధికారులకు గతంలో బేసిక్ వేతనంపై 25శాతం ఇన్సెంటివ్ చెల్లించేవారు. ఇటీవల దాన్ని కూడా రద్దు చేశారు. దీంతో బోర్డులోకి వెళ్లేందుకు రాష్ట్ర అధికారులు ఆసక్తి చూపడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బోర్డులో ఉద్యోగుల భర్తీకి ఎలాంటి చొరవ చూపడం లేదు. సుదీర్ఘకాలంగా తెలంగాణ కోటా పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఇప్పుడు పరిపాలన పరమైన సాకుతో ఆ పోస్టులను ఏపీ అధికారులతో భర్తీ చేయాలని బోర్డు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. అదే జరిగితే ఏఈఈ పోస్టులన్నింట్లో ఏపీ అధికారులే తిష్ట వేయనున్నారు. అది బోర్డులో తెలంగాణకు చాలా ఇబ్బందికరమని రాష్ట్ర ఇంజినీర్లు చెప్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని ఎన్నిసార్లు తీసుకెళ్లినా స్పందించడం లేదని వివరిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం తక్షణం స్పందిం చి, దీనిపై దృష్టి సారించాలని కోరుతున్నారు.

# సర్వహంగులతో 'రేవంత్ అతిథిగృహం'..

మొదటిపేజీ తరువాయి

భవనాలను పరిశీలించారు. నానక్‌రామ్‌గూడలోని గ్రోత్ కారిడార్ భవనం, బేగంపేటలోని మెట్రో భవన్, పైగా ప్యాలెస్, కమాండ్ కంట్రోల్ సెంటర్ తదితర భవనాలు ఇందులో ఉన్నాయి.

అనంతరం చాలాసార్లు ఎంసీఆర్ హెచ్ఆర్డీలో కూడా సీఎం పలు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడే వీవీఐపీ అతిథిగృహం పేరుతో సరికొత్త భవనాన్ని నిర్మించాలని నిర్ణయించారు. అది సీఎం నివాసానికి అతి దగ్గరలో ఉండటంతో దాన్ని క్యాంపు కార్యాలయంగా ఉపయోగిస్తారనే ప్రచారం కూడా జరిగింది. ఆ నిర్మాణం కోసం నిరుడు మార్చిలో ప్రభుత్వం రూ.7 కోట్లు మంజూరు చేసింది. రెండు అంతస్థుల్లో దాదాపు 10,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో భవనాన్ని నిర్మించాలని మొదట నిర్ణయించారు. సుమారు ఎకరం విస్తీర్ణంలో చేపట్టిన ఈ భవన నిర్మాణం వ్యయం ఇప్పుడు మూడు రెట్లు పెరిగినట్టు సమాచారం. భవనాన్ని మరింత విస్తరించడంతోపాటు అందులో ఫైవ్‌స్టార్ హోటల్ తరహాలో సకల సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఇందులో భాగంగా భవనంలో ఏర్పాటుచేయాల్సిన అత్యాధునిక ఫర్నిచర్, ఇతర సౌకర్యాలు, పెరగనున్న వ్యయం, త్వరితగతిన పూర్తిచేయడం వంటి అంశాలపై నివేదిక సమర్పించేందుకు నిపుణుల కమిటీ కసరత్తు చేస్తున్నదని ప్రభుత్వవర్గాలు చెప్తున్నాయి. భవన నిర్మాణ వ్యయం మూడు రెట్లకుపైగా పెరుగుతున్నట్టు సమాచారం.

**పేదల ఇండ్లకు మాత్రం అన్నీ సమస్యలే**

పేదలదందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని ఎన్నికల సందర్భంగా ప్రకటించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత మంజూరు చేసిన ఇండ్లను కూడా రద్దు చేసేందుకు కారణాలను వెతుకుతున్నదని ప్రజలు మండిపడుతున్నారు. సుమారు 450600 చదరపు అడుగుల వరకు నిర్మాణం చేసుకోవచ్చని మొదట ప్రకటించిన ప్రభుత్వం.. ఇంటి నిర్మాణం మొదలయ్యాక స్థలం తక్కువ ఉందని, ఎక్కువగా ఉందనే చిన్నచిన్న కారణాలతో ఇండ్లను రద్దుచేస్తున్నది. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో చాలా మంది లబ్ధిదారులు.. తమ పాత ఇండ్లను కూలగొట్టుకొని కొత్త ఇంటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. ప్రభుత్వం తీసుకుంటున్న అసంబద్ధ నిర్ణయాలతో ఇల్లు ఉంటుందో.. రద్దు అవుతుందో అర్థం కావడంలేదని వారంతా లబోదిబోమంటున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 20వేల పైచిలుకు ఇండ్లు రద్దు కావడం వారి ఆందోళనకు కారణంగా చెప్పవచ్చు. అంతేకాదు, హైదరాబాద్ సహా పట్టణ ప్రాంతాల్లో స్థలాలు లేవనే కారణంతో జీ+3 పద్ధతిలో ఇండ్లు నిర్మిస్తామని ప్రకటించినప్పటికీ, ఇంతవరకు ఎక్కడా స్థలాల గుర్తింపు కూడా పూర్తికాలేదు. నిధుల విషయానికొస్తే.. ప్రభుత్వం ప్రకటించిన 4.5లక్షల ఇండ్లకు రూ. 22,500 కోట్ల నిధులు అవసరం కాగా.. ఇప్పటివరకు ప్రభుత్వం లబ్దిదారులకు విడుదల చేసింది కేవలం రూ. 300 కోట్ల లోపే కావడం గమనార్హం. అలాగే ఇప్పటివరకు కేవలం 3 లక్షల ఇండ్లను నామమాత్రంగా మంజూరు చేసిన ప్రభుత్వం.. అందులో ఒక్క ఇంటి నిర్మాణాన్ని కూడా పూర్తిచేయలేదు. పేదలకు కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లను రద్దు చేసేందుకు ప్రభుత్వం సాకులు వెతుకుతున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీవీఐపీ అతిథిగృహం పేరుతో నిర్మిస్తున్న సీఎం క్యాంపు కార్యాలయాన్ని మాత్రం సర్వహంగులతో ఆగమేఘాలపై అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పనులు చేస్తుండడం అనుమానాలకు తావిస్తున్నదని పలువురు చెప్తున్నారు.

**గెస్ట్‌హౌజ్ అక్కడే ఎందుకో!**

**ప్రభుత్వ ఆధీనంలోని చాలా గెస్ట్‌హౌస్‌లు ఇప్పటికే నిరుపయోగంగా ఉన్నాయి. గ్రీన్‌ల్యాండ్, దిల్‌కుషా, ఇందిరాపార్క్ గెస్ట్‌హౌస్‌లతోపాటు పర్యాటకశాఖకు చెందిన తారామతి బారాదరి, హరిత ప్లాజా, శిల్పారామం తదితర భవనాలను గెస్ట్‌హౌస్‌లుగా ఉపయోగించుకునే వీలున్నది. అంతేకాదు, కొత్తగా నిర్మించిన సచివాలయంలో కూడా ముఖ్యమైన అతిథుల కోసం పైఅంతస్థుల్లో అత్యాధునిక హంగులతో గెస్ట్‌హౌస్‌లు నిర్మించారు. రాష్ట్ర విభజన తర్వాత పలువురు మంత్రుల బంగ్లాలను ప్రభుత్వ సలహాదారులకోసం కేటాయించారు. వీటిని కూడా గెస్ట్‌హౌస్‌లుగా ఉపయోగించుకునే వీలున్నది. ప్రస్తుతం ప్రజాభవన్‌గా ఉపయోగిస్తున్న భవనం కూడా నగరం నడిమధ్యన ఉండి, గెస్ట్‌హౌస్‌కు ఎంతగానో అనుకూలత కలిగి ఉంటుంది. ఇన్నిరకాల అవకాశాలున్నప్పటికీ ప్రత్యేకంగా ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో గెస్ట్‌హౌస్ నిర్మాణం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇది సీఎం నివాసానికి అతి సమీపంలో ఉన్నది. అంతేకాకుండా పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల నివాసాలు అదే ప్రాంతంలో ఉండటంతో క్యాంపు కార్యాలయాన్ని అక్కడ ఏర్పాటు చేయాలని రేవంత్‌రెడ్డి భావించినట్టు సమాచారం. ప్రభుత్వం అవసరం లేకున్నా అతిథి గృహం పేరుతో సీఎం క్యాంపు కార్యాలయం కోసం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని రాజకీయవర్గాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**



# విమర్శలను తిప్పికొట్టాలి

మొదటిపేజీ తరువాయి



మారిన ఎమ్మెల్యేలపై మూడునెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించిన నేపథ్యంలో స్పీకర్ పై ఒత్తిడిపెంచేలా కార్యచరణ చేపట్టాలని సూచించారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తే అందులో ప్రధానంగా ఎమ్మెల్యేలపై అనర్హత వేటువేసేలా మాట్లాడాలని, అందుకు చట్టాలను సైతం అధ్యయనం చేయాలని, సమావేశంలో ప్రస్తావించాలని అన్నారు. స్పీకర్ చర్యలు తీసుకోకపోతే మరోసారి సుప్రీంకోర్టుకువెళ్లాలని సూచించారు. కాళేశ్వరం, బనకచర్ల అంశంపై గళం విప్పాలన్నారు. కాంగ్రెస్‌కు ప్రాజెక్టులపై అవగాహన లేదని, కాళేశ్వరం ప్రాజెక్టు ప్రాధాన్యత తెలియదని మరోసారి వివరించాలని నేతలకు సూచించారు. కాళేశ్వరంపై సైతం న్యాయ పోరాటం చేయాలని ఆదేశించినట్లు తెలిసింది. అదే విధంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు అవసరం అయితే సుప్రీం కోర్టుకు వెళ్లాలని అందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సూచించినట్లు సమాచారం.

మరోవైపు ఈ మధ్యకాలంలో బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. ఎప్పటికీ విలీనం కాదని, తెలంగాణ రాష్ట్రం ఉన్నంతవరకు బీఆర్ఎస్ ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేకనే వీక్ చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని పార్టీ ఘనతను ప్రజలకు వివరించాలని ఆదేశించినట్లు తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ ఏ పార్టీలో విలీనం కాదని క్లారిటీ ఇచ్చినప్పటికీ పదేపదే దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని ఎండగట్టాలన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్సీలపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని, అర్హత పడేలా పక్కా ప్రణాళికలతో ముందుకెళ్లాలని మార్గనిర్దేశం చేశారు. ఈ నెల 14న కరీంనగర్ లో జరిగే బీసీ బహిరంగసభకు ఏర్పాట్లు, జనం తరలింపు, కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లపై అనుసరిస్తున్న విధానం, ఆర్డినెన్స్ పేరుతో కాంగ్రెస్, బీజేపీ కుట్రలు చేస్తున్నారని కేసీఆర్ పేర్కొన్నట్లు సమాచారం. సభ బాధ్యతలు విజయవంతంపై తీసుకోవాల్సిన చర్యలను మాజీ ఎంపీ వినోద్ కుమార్ కు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి బీసీలకు ప్రాధాన్యత ఇచ్చిందని, రెండుపర్యాయలు బీసీలకు ఇచ్చిన నామినేటెడ్, మంత్రి పదవులు, తదితర అంశాలను ప్రజల్లోకి తీసుకోవాలని కేసీఆర్ సూచించారు. బీసీ రిజర్వేషన్లపై జరుగుతున్న జాప్యంపై అవసరం అయితే ప్రభుత్వంపై ఒత్తిడిపెంచేందుకు పోరాట బాట పట్టాలని సూచించారు. ప్రభుత్వ హామీలు వైఫల్యాలు, సంక్షేమ పథకాల అమలులో జాప్యంపై ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయాలని నేతలను ఆదేశించారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్.. ఢిల్లీలో హైటెన్షన్

- ఈసీ కార్యాలయానికి కూటమి ఎంపీల ర్యాలీ
- అడ్డుకున్న పోలీసులు.. ఖర్గే, అఖిలేశ్ యాదవ్ సహా పలువురి అరెస్ట్
- ప్రత్యేక బస్సుల్లో పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు

**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి ర్యాలీగా బయలుదేరిన కూటమి ఎంపీలను పోలీసులు అడ్డుకున్నారు. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సహా పలువురు కీలక నేతలను అరెస్టు చేశారు. ప్రత్యేక బస్సుల్లో వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టుల నేపథ్యంలో ఢిల్లీలో హైటెన్షన్ నెలకొంది.

లోక్ సభ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఇండియా కూటమి నేతలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ అవకతవకలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంపై ఒత్తిడి పెంచేందుకు ఈ రోజు విపక్ష కూటమి ఎంపీలంతా ర్యాలీ చేపట్టారు. పార్లమెంట్ నుంచి ఎన్నికల సంఘం కార్యాలయానికి మార్చ్ నిర్వహించేందుకు తలపెట్టగా అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు.

సంసద్ మార్గ్‌ను బ్లాక్ చేశారు. భేటీకి 30 మందికి అనుమతిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించగా.. అందరం కలిసే వెళతామని ఇండియా కూటమి ఎంపీలు పట్టుబట్టారు. పోలీసులు అడ్డుగా పెట్టిన బారికేడ్లు ఎక్కి అవతలకు దూకి రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇండియా కూటమి ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# ప్రజాపాలన అంటే ఇదేనా..?

- కలెక్టర్ ఎదుటే దారుణం
- దివ్యాంగుడిని ఈడ్చి వీల్‌చైర్ నుంచి పడేసిన కానిస్టేబుల్
- ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం.. "ప్రజాపాలన అంటే ఇదేనా?" ప్రశ్న
- బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్



**హైదరాబాద్ ఆగస్టు 11 (సిద్దిపేట పవర్):**

జగిత్యాలలో జరిగిన దారుణ ఘటనపై తెలంగాణ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో గోడు చెప్పుకోవడానికి వచ్చిన ఓ దివ్యాంగుడిని, కలెక్టర్ ఎదుటే కానిస్టేబుల్ ఈడ్చి, అతని వీల్‌చైర్ నుంచి కింద పడేసి లాక్కెళ్లిన ఘటనపై ఆమె స్పందించారు. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఎమ్మెల్సీ కవిత ఈ సంఘటనను "ప్రజాపాలన అంటే ఇదేనా?" అని ప్రశ్నిస్తూ, దీనిని అత్యంత దుర్మార్గమైన చర్యగా ఖండించారు. బాధ్యుడైన కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాక, తన కళ్ల ముందే ఇంతటి ఘటన జరిగి కూడా స్పందించని జగిత్యాల కలెక్టర్‌పై కూడా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

**డాక్టర్ సత్యప్రకాష్,ఎంపీడీఓ రామిరెడ్డి, ఎం ఆర్ ఓ నిర్మల**

**సిద్ధిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం:** జగదేవపూర్ మండలంలోని సోమవారం కస్తూరిబా పాఠశాల జగదేవపూర్ పిహెచ్ సి వైద్యాధికారి డాక్టరు సత్యప్రకాష్ అధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్బంగా అల్బెండా జోల్ మాత్రల పంపిణి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీడీఓ రామిరెడ్డి ఎం ఆర్ వో నిర్మల , మండల విద్యాధికారి మాధవ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడానికి ఆల్బెండొజోన్ మాత్రలను వేసుకోవాలని వేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ మాత్రలను ఉదయం టిఫిన్ కానీ భోజనం కాని చేసిన తర్వాత మాత్రలను పిల్లలకు ఉపాధ్యాయులకు అలాగే వైద్య సిబ్బందికి ఇంటింటికి వెళ్లి చెప్పడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పిల్లలో రక్త హీనత తగ్గి పోషణ మెరుగుపడుతుందని, మెరుగైన మానసిక అభివృద్ధి, మెరుగైన శారిక అభివృద్ధి, మెరుగైన చురుకుదనం వస్తుందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎల్లప్పుడూ శుభ్రమైన నీటినే త్రాగాలి. పండ్లు కూరగాయలు శుభ్రమైన నీటిలో కడగలాని, బహిరంగ మాలవిసర్జ చేయరాదని భోజనం ముందు చేతులు మరుగుదొడ్లు ఉపయోగించారదని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం స్రవంతి జితేందర్ రెడ్డి, పాహెద్ , సి ఆర్ టి లు విజయలక్ష్మి చంద్రకళ సుస్మిత నీరజ మాళవిక మంగ,నిర్మల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



# నేటి విద్యాసంస్థల బంద్ ను మినీ సకలజనుల సమ్మెగా ప్రభుత్వం గుర్తించాలి

**జేఏసీ చైర్మన్ డా. ఆర్ పరమేశ్వర్**

**చేర్యాల, ఆగస్టు 11 (సిద్దిపేట పవర్)**

నేటి విద్యాసంస్థల బంద్ ను రాష్ట్ర ప్రభుత్వం మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి తక్షణమే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. చేర్యాల అస్తిత్వం ఉనికి, ఆత్మ గౌరవం కోసం జరిగే పోరాటంలో భాగంగా నేడు మంగళవారం జరిగే విద్యాసంస్థల బంద్ లో దాదాపు ప్రత్యక్షంగా 15,000 వేలా మంది విద్యార్థులు, పరోక్షంగా దాదాపు 11వందల మంది ఉపాధ్యాయులు, 115 పాఠశాలలు, ప్రైమరీ, హై స్కూల్, గురుకుల, మోడల్, కస్తూరిబా, జూనియల్, డిగ్రీ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు బంద్ లో పాల్గొననున్నాయని,పరోక్షంగా 30వేల మంది తల్లిదండ్రులు భాగస్వాములు అవుతున్నారని కావున ప్రభుత్వం తక్షణమే ఈ బందును మినీ సకల జనుల సమ్మెగా గుర్తించి వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా నలిగిపోతున్నటువంటి చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశాన్ని మరింత జాప్యం చేయకుండా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల రాబోయే రోజుల్లో అధికార పార్టీకి మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, గడిపే బాలనర్సయ్య, పోలోజు వెంకటాద్రి, కుడిక్యాల బాలమోహన్, జంగిలి యాదగిరి, వలబోజు నర్సింహా చారి, కత్తుల భాస్కర్ రెడ్డి, బూరుగు సత్తయ్య గౌడ్,నంగి కనకయ్య, కర్రే నర్సిరెడ్డి, లింగంపల్లి బాబు, పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, కత్తుల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కారు బైకు డి ఒకరు మృతి మరొకరికి గాయాలు.

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం** :జగదేవపూర్ మండలం గజ్వేల్ పట్టణానికి చెందిన సుంకరి సంతోష్ 25 తన యొక్క మేనత్త అయిన శివలీల 45 రాఖీ పండుగకు శనివారం గజ్వేల్ పట్టణానికి వచ్చింది. తిరిగి ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో శివ లీల యొక్క స్వస్థలం నేమిలే గ్రామం, రాజాపేట మండలం లో దింపుటకు సంతోష్ తన యొక్క బైకుపై తీసుకొని వెళ్తుండగా గంధ మల్ల వైపు నుండి జగదేవపూర్ వస్తున్న కారు యొక్క నెంబర్ ఏపీ 09ఏ హెచ్ 6960 గల దానితో ఎదురుగా ఢీకొట్టగా శివలీల అక్కడికి అక్కడే మృతి చెందగా సంతోష్ కు గాయాలు అయినాయి. సంతోష్ యొక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జగదేవపూర్ పోలీసులు



మృతదేహాన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. కారు డ్రైవర్ పైన కేసు నమోదు చేసి ధర్యప్తు నిర్వహిస్తున్నమని తెలిపారు.

# దుబ్బాకలో మాల మహానాడు వ్యవస్థాపకులు పి.వి రావుకు నివాళులు

**చుండూరు మృతులకు ఘన నివాళి-**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్**

**ఆగస్టు 11 ప్రతినిధి**

దుబ్బాకలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దుబ్బాక మండలం మాల మహానాడు అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకులు పి.వి రావుకు చుండూరు మృతులకు ప్రాణాలు కోల్పోయిన మాల అమర వీరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని విధాలుగా మాలలు అణచివేతకు గురైతున్న కూడా ఆత్మగౌరవంగా బ్రతుకుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు.ఆయన ఆశయాలకు అనుగుణం నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు,తెలంగాణ సోషల్ మీడియా రాష్ట్రకార్యవర్గ సభ్యులు,కాల్వ నరేష్,ర్యాకము శ్రీరాములు,తునికి సురేష్,ఆస రాజశేఖర్, ఆస రాజు.కాల్వ స్వామి,బావజీ రమేష్,తదితరులు పాల్గొన్నారు.



# మెట్రో ఆటోమేటెడ్ పార్కింగ్ రెడీ..

- మొత్తం 10 పార్కింగ్ అంతస్తులు, సినిమా థియేటర్లు
- దేశంలోనే తొలి ఆటోమేటెడ్ పార్కింగ్ కాంప్లెక్స్
- ప్రభుత్వ శాఖల అనుమతి లభించగానే ప్రారంభం
- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ ఆగస్టు 11 (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ మెట్రోరైల్ నిర్మించిన ప్రతిష్టాత్మకమైన ఆటోమేటెడ్ బహుళ అంతస్తుల పార్కింగ్ కాంప్లెక్ ప్రారంభానికి సిద్ధమైంది. దేశంలోనే ఈ తరహా పార్కింగ్ ప్రాజెక్ట్ తొలిసారిగా హైదరాబాద్‌లో నిర్మాణం కావడం విశేషం. త్వరలో ఈ పార్కింగ్ కాంప్లెక్స్ ప్రారంభం కానుంది. ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుకుంటోందని, వివిధ ప్రభుత్వ శాఖల నుంచి అనుమతి లభించిన వెంటనే అందుబాటులోకి తేనున్నట్లు హైదరాబాద్ మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

ఆదివారం ఆయన నాంపల్లిలోని మెట్రో పార్కింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించారు. నగరంలో పార్కింగ్ కష్టాలను తీర్చే ఒక అద్భుతమైన ప్రాజెక్టుగా ఇది వినియోగంలోకి రానుంది. ప్రపంచంలోనే ఇలాంటి పూర్తిస్థాయి ఆటోమేటెడ్ పార్కింగ్ కాంప్లెక్స్‌లు ఎంతో అరుదుగా ఉన్నట్లు ఎన్వీఎస్ వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ఈ ప్రాజెక్టును అత్యంత ఆకర్షణీయంగా రూపొందిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా ఈ ప్రాజెక్టును నిర్మించామన్నారు.

**పార్కింగ్ ప్రత్యేకతలివీ..**

హైదరాబాద్ మెట్రోరైల్ ఈ ప్రాజెక్టును పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) పద్ధతిలో చేపట్టింది. 'నోవమ్' అనే సంస్థ ఈ ప్రాజెక్టును నిర్మించింది. ఇది జర్మనీకి చెందిన అత్యాధునిక 'పాలిస్' సాంకేతికతతో పూర్తి ఆటోమేటెడ్ పజిల్ పార్కింగ్ సిస్టమ్‌గా నిర్మితమైంది. ఈ ప్రాజెక్టు కోసం హెచ్ఎంఆర్ఎల్ 2000 చ.గ స్థలాన్ని 50 సంవత్సరాల కన్సెషన్‌కు ఇచ్చింది. ఈ ప్రాజెక్టు దేవలపల్లు డాక్టర్ హరికిషన్ రెడ్డి, భావనారెడ్డిలు రూ.102 కోట్లతో నిర్మించారని ఎన్వీఎస్ తెలిపారు.



ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్థుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను వాణిజ్య కార్యకలాపాలకు కేటాయించారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్నిరకాల సదుపాయాలు కలిగిన రెండు సినీ థియేటర్లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 250 కార్లు, 200 ద్విచక్ర వాహనాలను పార్కింగ్ చేయవచ్చని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభ పనుల వేగం పెంచాలి

**ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కే హైమావతి**

**నంగునూరు ఆగస్టు 11 (సిద్దిపేట పవర్)**

నంగునూర్ మండలం లోని నర్మేట గ్రామంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం చివరి దశకు చేరుకుంది 300 కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆయిల్ ఫామ్ ప్యాక్టరీనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అతి త్వరలో ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలి. పబ్లిక్ మీటింగ్ ప్లేస్ సంబంధించి జంగల్ క్లియరెన్స్ తీసుకోవాలి. పబ్లిక్ మీటింగ్ కి వివిధ జిల్లాల నుండి ప్రజల సమీకరణ కోసం వాహనాల ఏర్పాటు, ఫ్యాక్టరీ దగ్గర పార్కింగ్ కోసం స్థల అన్వేషణ, ఫ్యాక్టరీ ఆవరణ లో పొదలను తొలగించాలని తెలిపారు. ప్రారంభానికి సంబంధించిన వేగంగా పనులను పక్కా ప్రణాళికలతో పగడ్బందిగా సిద్ధం కావాలని ఆయిల్ ఫైడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.



# కానిస్టేబుల్ మధుసూదన్ కు సి పి ప్రశంస పత్రం

**కానిస్టేబుల్ ను అభినందించిన పోలీస్ కమిషనర్**

**సికింద్రాబాద్, ఆగస్టు 11 ( సిద్దిపేట పవర్ ):**

విధి నిర్వహణలో నిబద్ధత తో పనిచేసిన కానిస్టేబుల్ ను సిటీ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మేరకు సోమవారం జరిగిన కార్యక్రమంలో మధుర నగర్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ రాసర్ల మధుసూదన్ కు 202425 సంవత్సరం నాలుగో క్వార్టర్ కు గాను పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ అతడికి ప్రశంస పత్రంతోపాటు రివార్డును అందజేసి అభినందించారు. మధుర నగర్ పీఎస్ లో



ఓ కేసు దర్యాప్తులో మధుసూదన్ చక్కటి పనితీరును కనబరిచారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ రాసర్ల మధుసూదన్ ను పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు

# యూరియా దొరకక రైతుల అవస్థలు

**బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్**

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో విలేకరుల సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులను చాలా అవస్థలకు గురి చేస్తుందని యూరియా దొరకక రైతులు పిఎసిఎస్ పాలమాకుల వద్ద లైన్ లో నిలబడి చాలా అవస్థలకు గురవుతున్నారని ప్రజాపాలన అందిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రైతులకు తీవ్ర అన్యాయంకు గురి చేస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు లేకుంటే బిజెపి పక్షాన మేము పెద్ద ఎత్తున రైతుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ ఓబిసి జిల్లా కార్యదర్శి బొల్లు సందీప్ మండల కార్యదర్శి సయ్యద్ రమేష్ నాయకులు నాగరాజు నర్సింలు తదితరులు పాల్గొన్నారు



# జల్సాలకు మరిగి...చైన్ స్నాచింగ్ బాట పట్టి..

- చివరికి రైల్వే పోలీసులకు చిక్కిన ప్రైవేట్ ఎంప్లాయి..
- 77గ్రాముల గోల్డ్ ఆర్నమెంట్స్ స్వాధీనం

**సికింద్రాబాద్, ఆగస్టు 11 ( సిద్దిపేట పవర్):**

లేనిపోని జల్సాలకు అలవాటు పడిన ఓ యువకుడు ఓ వైపు ప్రైవేట్ జాబ్ చేస్తూనే..ప్రవృత్తిగా బంగారు చైన్ల దోపిడి బాట పట్టి, చివరికి రైల్వే పోలీసులకు చిక్కాడు..అతడి నుంచి రూ 7లక్షల 70వేల విలువ చేసే 77 గ్రాముల గోల్డ్ ఆర్నమెంట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వే పోలీస్ డీఎస్పీ జావెద్, ఇన్స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం...ఏపీ కాకినాడ జిల్లా శంఖవరం మండటం జగ్గంపేట కు చెందిన కోరుప్రోలు లవరాజు (23) గత రెండేళ్ళ క్రితం హైదరాబాద్ కు జీవనోపాధికై వచ్చాడు. జీడిమెట్ల పరిధిలోని సూరారంలో నివాసం ఉంటూ హెటిరో ల్యాబ్స్లో రూ 23వేల జీతంతో జూనియర్ కెమిస్ట్ గా ఉద్యోగం చేస్తున్నాడు. ఈక్రమంలో మద్యం, సిగరేట్లు,ఆన్లైన్ బెట్టింగ్గేమ్స్ యాప్ లకు బానిస అయిన లవరాజుకు నెలవారీ జీతం డబ్బులు సరిపోలేదు. ఈ నేపద్యంలో ఓసారి సొంతూరు కు వెళ్ళడానికి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కు వచ్చిన లవరాజు కు అక్కడున్న జనం రద్దీని చూసి గోల్డ్ చైన్ స్నాచింగ్ స్కెచ్ వేశాడు. స్నాచింగ్ చేస్తే, తన జల్సాలకు అవసరమైన డబ్బును సమకూర్చుకోవచ్చని నిర్ణయించుకున్నాడు. తన స్కెచ్ లో భాగంగా ఫిబ్రవరి 26న సింహపురి ఎక్స్ప్రెస్, ఆగస్ట్ 2న గౌతమి ఎక్స్ప్రెస్లో బంగారపు గొలుసుల చోరీ చేశాడు. రైల్వే ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు డీఎస్పీ జావెద్, ఇన్ స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్, ఎస్ఐ సుబ్బారెడ్డిలు ఆర్పీఎఫ్ పోలీసులతో కలసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, దర్యాప్తును ముమ్మరం చేశారు. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద అనుమానస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించారు. గతంలో పలు చైన్ స్నాచింగ్ లకు పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. మూడు చైన్లను దొంగిలించగా, రెండింటిని విక్రయించిన నిందితుడు ఒక్కదానిని సూరారం ముత్తూట్ ఫైనాన్స్ బ్రాంచీ లో తాకట్టు పెట్టాడు. నిందితుడి వద్ద రూ ఏడు లక్షల డెబ్బై వేల విలువ చేసే 77గ్రాముల గోల్డ్ ఆర్నమెంట్స్ ను స్వాధీనం చేసుకొని, నిందితుడు లవరాజును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ తెలిపారు





# హరీష్ రావు కృషి తో ప్రతి వార్డ్ లో స్టీల్ బ్యాంక్ లు ఏర్పాటు..

- ప్లాస్టిక్ రహిత పట్టణంగా.. పరిశుభ్ర పట్టణం గా తీర్చి దిద్దడమే లక్ష్యం..
- చెత్త సేకరణ లో మహిళ భాగస్వామ్యం గొప్పది.
- ఇదే ఐక్యత తో ముందు కెళ్దాం..
- మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు.

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట పట్టణం లోని 17వార్డులోనే మహిళా సమైక్య గ్రూపులో జరిగిన పారిశుద్య అవగాహన సదస్సులో భాగంగా మున్సిపల్ చైర్మన్ కడవేర్గు. మంజుల రాజనర్స్ ,మాజీ ఏఎంసి చైర్మన్ మచ్చ విజీత వేణుగోపాల్ రెడ్డి కౌన్సిలర్లు కొండం కవిత సంపత్ రెడ్డి,వరాల కవిత సురేష్ , వార్డు మహిళలు మహిళా మండలి పెద్దలు పాల్గొనడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడుతు పట్టణం ను ప్లాస్టిక్ రహిత, పరిశుభ్ర పట్టణం గా చేయడమే లక్ష్యం గా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కృషి తో పట్టణం లోని అన్ని వార్డుల్లో స్టీల్ బ్యాంక్ లు ఏర్పాటు చేశామని చెప్పారు.. ఈ స్టీల్ బ్యాంక్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అదేవిదంగా పరిసరాల పరిశుభ్రత దృష్ట్యా పారిశుధ్య నిర్వహణ కు అందరు కృషి చేయాలన్నారు.. పట్టణం లో చెత్త సేకరణ లో మహిళల భాగస్వామ్యం గొప్పదని తెలిపారు.. ఇదే స్ఫూర్తి కొనసాగాలన్నారు.. ఈ కార్యక్రమం లో మల్యాల పవన్, వార్డ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు..



# ప్రభుత్వ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చెపడతాం...

**మాజీ రాష్ట్ర మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం, బి ఆర్టియు జిల్లా అధ్యక్షులు పిండి అరవింద్.**

**సిద్ధిపేట పవర్:**




సిద్ధిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని, లేకపోతే బీఆర్టీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని మాజీ రాష్ట్ర మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం, బీఆర్ టీయూ రాష్ట్ర కార్యదర్శి మంచె నర్సింలు, జిల్లా అధ్యక్షుడు అరవింద్ లు డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ వైపు సౌకర్యాల లేమితో పాటు మందులు కూడా లభించడం లేదని, మరో వైపు 5 నెలలుగా వివిధ కేటగిరిలో పని చేస్తున్న 96 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు రావడం లేదన్నారు. జీతాలు రాక ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎంతో అవస్థలు పడుతున్నారని, వెంటనే జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్, ఉమ్మడి జిల్లాకు చెందిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ లు చొరవ తీసుకొని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బీఆర్ టీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మరో రెండు వారాల్లో వారందరికీ జీతాలు చెల్లించాలని లేనిప క్షంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అండగా ఉండి ప్రత్యక్ష పోరాటాలు చేస్తామని తెలిపారు. అదేవిధంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి 90% పనులు పూర్తయ్యాయని, మరో 10 శాతం పనులు కూడా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు కల్పించడం లేదని అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్టీయూ నాయకులు శోభన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నిధులివ్వకుండా.. మాయమాటలా

- మున్సిపల్ చైర్ పర్సన్ తీరుపై ..
- బీజేపీ కౌన్సిలర్ కొత్తపల్లి రాధ వేణుగోపాల్ ఫైర్
- ఇటీవల కాలంలో మున్సిపల్ లో జరిగిన అవినీతిపై ఏసీబీ నిర్వహించిన దాడుల్లో అతి త్వరలోనే మున్సిపల్ చైర్మన్ సస్పెండ్ రంగం సిద్ధం కానున్నది.

**సిద్ధిపేట పవర్:**



మున్సిపల్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సు తీరుపై 17వ వార్డు బీజేపీ కౌన్సిలర్ కొత్తపల్లి రాధ వేణుగోపాల్ ఫైర్ అయ్యారు. సిద్దిపేటలో కౌన్సిలర్ మాట్లాడుతూ... వార్డు పరిధిలో సీసీ రోడ్లు, కుల సంఘాల భవన నిర్మాణాలు, ప్రజా సమస్య పరిష్కారం కోసం పలు మార్లు నిధులు మంజూరు చేయాలని కోరినా పట్టించుకున్న పా పాన పో లేదన్నారు. ఇప్పుడు వార్డు పరిధిలో మీటింగ్ లు పెట్టి ప్రజలను మభ్యపెట్ట ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ నాయకుల మాయ మాటలను వార్డు ప్రజలు నమ్మరన్నారు. త్వరలో మున్సిపాలిటీలో చైర్ పర్సన్ చేసిన అవినీతి అక్రమాలను బయటకు వచ్చాయని ఏసీబీ దాడులు ఎమ్మార్వో ఆఫీస్ లో నిర్వహించారని అతి త్వరలోనే మున్సిపల్ చైర్మన్ సస్పెండ్ కు రంగం సిద్ధం అయిందని పేర్కొన్నారు... బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి 59 జీవో పేరిట పాల్పడ అక్రమాలకు సంబంధించిన ఆధారాల జిరాక్స్ కాఫీలను పట్టణంలో పంచు తానని హెచ్చరించారు....

# మైనంపల్లి హన్మంతరావును విమర్శించే స్థాయి నీకు లేదు

- ఆలకుంట మహేందర్ పై అసత్య ఆరోపణలు కేసు కోర్టులో ఉంది కోర్టు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాం
- మైనంపల్లి హన్మంతరావు పూజాల హరికృష్ణ కాంగ్రెసు నాయకులు కార్యకర్తలపై విమర్శిస్తే నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం
- సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్. బొమ్మల యాదగిరి ఎస్సీ సెల్.

**సిద్ధిపేట పవర్;**




అత్యంత నీచమైన నేర చరిత్ర కలిగిన చక్రధర్ గౌడ్ ఫైటర్ కాదు అని అతను ఒక పెద్ద చీటర్ అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నాయకులు ఆలకుంట మహేందర్ ముద్దం లక్ష్మి బొమ్మల యాదగిరి సాకి ఆనంద్ మార్క సతీష్ కలీముద్దీన్ లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కనీస సభ్యత్వం లేని చక్రధర్ గౌడ్ వచ్చి చేసిన లాభం ఏమీ లేదు అని కానీ పార్టీలో మాత్రం కుంపటి పెట్టారు అని అన్నారు. ఆర్టీఐ పెడుతూ పెద్ద పెద్ద వ్యాపారస్తులను బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడు అని అన్నారు. విషయం కాస్త మైనంపల్లి హన్మంతరావు అన్న గారికి తెలియడంతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు అని అన్నారు. మరో 2. 3 రోజుల్లో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని తెలియడంతో ముందుగా చీటర్ చక్రధర్ గౌడ్ రాజీనామా డ్రామా చేశాడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీకు ఎవరైనా సభ్యత్వం ఇచ్చారా అని దొంగ లాగా వచ్చి దొంగ లాగే వెళ్లిపోయావు అని అన్నారు. ఉద్యోగాలను ఇప్పిస్తానని నమ్మించి ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుండి కుటుంబం మొత్తం డబ్బులు దోచుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఉండొద్దు అని అందరినీ కలుపుకుంటూ పోవాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డైనమిక్ లీడర్ మైనంపల్లి హన్మంతరావు అన్న అని అన్నారు. పూటకు ఒక పార్టీ మారుతున్న చీటర్ చక్రధర్ గౌడ్ ఏ పార్టీ కూడా సరిగ్గా పనిచేయలేదు అని బీఆర్ఎస్ కు ఎమ్మెల్యే హరీష్ రావుకు కోవర్టు లాగా పనిచేశారు అని అన్నారు. నేత చరిత్ర కలిగిన నువ్వు మనసున్న మా మంచి నాయకుడు మైనంపల్లి హన్మంతరావు అన్నగారిపై నిందలు మోపడం సిగ్గుచేటు అని అన్నారు. చట్టానికి లోబడే పోలీసులు పనిచేస్తారు అని ఆ విషయం కూడా తెలియని అవివేకి అని నోటికి వచ్చినట్లుగా ఏదిపడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావును అన్న గారిని కాదు కదా కార్యకర్తను విమర్శించే స్థాయి నీకు లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారు అని బీసీలకు 42 శాతం ఇవ్వాలని ఢిల్లీకి వెళ్లి పోరాడితే అంత బూటకం అనడానికి నీరో ఎలా వచ్చింది అని అన్నారు. నేరాలు చేసిన నీపై కేసులు ఉంటే ఆ కేసులు కొట్టివేయించాలని మైనంపల్లి హన్మంతరావు అన్న గారిని ప్రాధేయపడింది మర్చిపోయావా అని అన్నారు. మా నాయకుడు ఆలకుంట మహేందర్ సర్వే నంబరు 2000 లోని స్థలానికి వెళ్లి కాంపౌండ్ వాల్ కూల్చివేస్తే ఆయన తల్లిగారు వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అని అన్నారు. ఆ కేసు కోర్టు పరిధిలో ఉంది అని కోర్టు ఎలా తీర్పు ఇస్తే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు. నీ లాగా నేత చరిత్ర కలిగిన వ్యక్తులు ఎవరు కూడా లేరు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావు పూజాల హరికృష్ణ కాంగ్రెసు నాయకులు కార్యకర్తలపై విమర్శిస్తే నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం జాగ్రత్త కబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి బొమ్మల యాదగిరి గంప మహేందర్ రావు దేవులపల్లి మార్గ సతీష్ గౌడ్ యాదగిరి కౌన్సిలర్ సాకి ఆనంద్ ఆలకుంట మహేందర్ పయ్యావుల ఎల్లం రియాజుద్దీన్. ఖలీముద్దీన్ గయాజుద్దీన్ తప్పేట శంకర్ హర్షద్ బాబు సంతోషా. వహాబ్ అజ్మత్ సాయి ప్రతాప్ రజిని కవిత సన తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇకపై అన్ని ఫైల్ లు ఈ ఆఫీస్ ద్వారానే

**సిబ్బందికి ఈ ఆఫీస్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించిన కమిషనర్**



సిద్ధిపేట పురపాలక సంఘంలో ఇకపై అన్ని విభాగాల ఫైల్ లను ఈఆఫీస్ ద్వారా నిర్వహించాలని కమిషనర్ అశ్రిత్ కుమార్ గారు ఉన్నతాధికారులను ఆదేశించారు. వార్డ్ ఆఫీసర్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు ఈ ఆఫీస్ నిర్వహించే విధానంపై శిక్షణ తరగతులు నిర్వహించారు.ఫైల్ ల అనుమతులు వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించుటకు ఈ ఆఫీస్ దోహదపడుతుందన్నారు. ఈ ఆఫీస్ విధానం ద్వారా డిజిటల్ గా అని వివరాలు ట్రాక్ అవుతాయన్నారు. ఇకపై అవసరమైన ఫైల్ లు సమయానికి దొరకకపోవడం, తడిసిపోవడం, అగ్నిప్రమాదంలో కాలిపోవడం వాటి సమస్యలు ఈ ఆఫీస్ నిర్వహణ ద్వారా తలెత్తవన్నారు. ఈ ఆఫీస్ ద్వారా ఎక్కడి నుంచైనా ఎప్పుడైనా ఫైల్ లను పరిశీలించవచ్చన్నారు. అత్యవసర ఫైలను ట్యాగ్ చేసుకొనే వెసులుబాటు సైతం ఉంటుందన్నారు. eFile ఫైల్ నిర్వహణ వ్యవస్థ గురించి ప్రొజెక్టర్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఫైల్ ఎలా సృష్టించాలి,ఫైల్ నిర్వహణ,డిజిటల్ సంతకం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. ఇప్పటికే అన్ని విభాగాలలోని సిబ్బందికి ఈ ఆఫీస్ లాగిన్ ID,పాస్వర్డ్ మరియు డిజిటల్ కీ ఇవ్వడం జరిగిందన్నారు.

# ఖబర్దార్ చక్రధర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోము

- కాంగ్రెస్ పార్టీ గురించి మైనం పల్లీ హన్మంత్ అన్న గురించి తప్పుగా మాట్లాడితే నాలుక కోస్తాం
- పూటకో పార్టీ మారె రాజకీయ వ్యభిచారి చక్రధర్రై
- నంపల్లీ రాకతో సిద్దిపేట కార్యకర్తల్లో జోష్క
- మశిక్షణ కలిగిన కాంగ్రెస్ నాయకుడు పూజల హరికృష్ణ
- చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

**సిద్దిపేట పవర్:**



పూటకో పార్టీ మారుస్తూ తనపై వున్నా చిల్లర కేసులు మాఫీ చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక పార్టీలో వచ్చిన చక్రధర్ గౌడ్ పార్టీకి పనిచేయకుండా తన వ్యక్తిగత స్వలాభం కోసం కొంతమందికి పార్టీకి సంబంధం లేని వ్యక్తులను పైసలు ఇచ్చి సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు వ్యతిరేకంగా పోస్టులు పెట్టిస్తూ పబ్బం గడుపుకున్నాడు తప్పఏనాడూ పార్టీకి పని చేయలేదని మండిపడ్డారు ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ సిద్దిపేటలో చక్రధర్ గౌడ్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘానికి,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి సిద్దిపేట కార్యకర్తలు అందరం కలిసి ఫిర్యాదు చేస్తే క్రమశిక్షణ సంఘం ఎక్కడ సస్పెండ్ చేస్తుందో అనే ఉద్దేశ్యం తో చక్రధర్ గౌడ్ ముందుగానే గ్రహించి ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీనీ,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావును మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ లపై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు అంతేకాకుండా చక్రధర్ గౌడ్ అనే వ్యక్తి పూటకో పార్టీ మారుస్తూ ఒక రాజకీయ వ్యభిచారి లాగా మారి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లి తన మీద ఉన్న తన వ్యక్తిగత రేప్ కేసులు చీటింగ్ కేసులు, మాఫీ చేసుకోవడానికి అధికార పార్టీలో చేరి పార్టీకి వ్యతిరేకంగా పనిచేయడం సిగ్గుచేటు అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు సిద్దిపేటలో హరీష్ రావును గద్దదింపాలన ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనంపల్లి హనుమంత రావు గతంలో ఎన్నడూ లేని విధంగా సిద్దిపేట కార్యకర్తలలో జోష్ నింపుతూ కార్యకర్తలను నాయకులను ఏకం చేస్తూ పార్టీకి కోవట్లుగా పని చేసే వాళ్లను ఏరివేస్తూ పార్టీనీ సిద్దిపేట లో బలోపేతం చేస్తూ ఉంటే అది ఓర్వలేని ఈ చక్రధర గౌడ్ లాంటి రేపిస్టులు చీటర్ గాళ్ళు హరీష్ రావ్ ఇచ్చే చిల్లరకు అమ్ముడుపోయి తన వ్యక్తిగత పేడ్ వర్కర్లను ఏర్పాటు చేసుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులపై సోషల్ మీడియాలో పిచ్చిరాతలు రాపిస్తూ పార్టీకి కోవర్టుగా పనిచేయడాన్ని గమనించి పిసిసి గార్లకు క్రమశిక్షణ సంఘానికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు అది మింగుడు పడని చక్రధర్ సోషల్ మీడియా వేదికగా నియోజకవర్గ ఇన్చార్జ్ పూజలు హరికృష్ణపై, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతన్న పై మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తూ ఇంకోసారి మా నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుక చీరేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్య దర్శి పాకాల భూపతి రెడ్డి చిన్నకోడూరు మాడల్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఉడుత ప్రశాంత్ చిన్నకోడూరు మండల్ ఎస్సీ సెల్ కన్వీనర్ కొమ్ము ప్రశాంత్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అంతగిరి చంద్రశేఖర్ సీనియర్ నాయకులు పుచ్చాకాయల వెంకట్ రెడ్డి,బాలేంల రాజిరెడ్డి గొట్టిపర్తి చందు మంద శ్రీకాంత్ బెజ్జంకి అనిల్ మీసం శేషు చిక్కుడు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# అల్బెండజోల్ మాత్రలతో చిన్నారుల అనారోగ్య సమస్యలకు చెక్..

**బోయిగూడలో జాతీయ నులిపురుగుల దినోత్సవం**

**సికింద్రాబాద్, ఆగస్ట్ 11 ( సిద్ధిపేట పవర్):**

చిన్నారుల కడుపులో క్రిముల వలన కలిగే అనారోగ్య సమస్యలను నివారించడానికి , చిన్నారులలో రోగ నిరోధక శక్తి పెంచడానికి అల్బెండజోల్ టాబ్లెట్లు పనిచేస్తాయని న్యూ బోయిగూడ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ జి.అనిల్ కుమార్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది సోమవారం బోయిగూడలోని సెయింట్ ఫిలోమిన హైస్కూల్ లో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేశారు. చిన్నారులో రక్తహీనత, కడుపునొప్పి, రివేచనాలు, పోషకాహార లోపం నివారించడానికి ఇవి దోహద పడుతాయనని వారు వివరించారు. స్కూల్ ప్రిన్సిపాల్ తుమ్మ ఉదయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ గీతిక, డాక్టర్ సంధ్య, డాక్టర్ స్వప్నిక, డాక్టర్ పూజ, పీహెచ్ఎన్ ఉమ, ఎఎన్ఎం జ్ఞానమ్మ, ఆశా వర్కర్ గీత పాల్గొన్నారు.



# నర్సారెడ్డి చర్యలు కంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉన్నాయి

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శ దుర్గం భాస్కర్**



**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజక వర్గం :**కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ పై జరిగిన దాడి క్షమించరానిది అని టూరిజం, భాషా సాంస్కృతిక శాఖ ప్రభుత్వ సలహాదారులు డాక్టర్ దరువు ఎల్లన్న, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం భాస్కర్ లు అన్నారు. సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని కొండపాక మండల కేంద్రంలోని గల విజయ్ కుమార్ నివాసంలో వారు ఆయనను పరామర్శించి మాట్లాడారు. నర్సారెడ్డి చర్యలు కంగ్రెస్ పార్టీ సిద్ధాంతలకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయని, ఇలాంటివి మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి భౌతికంగా మాత్రమే కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చారని, ఆయన మనసు మాత్రం ఇతర పార్టీలో ఉన్నట్లు ఇలాంటి చర్యల ద్వారా అర్థం అవుతుందని విమర్శించారు. ఈ సమస్యను హై కమాన్ దృష్టికి తీసుకువెళ్లి విజయ్ కుమార్ కు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న నర్సారెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలియజేస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముమ్మాటికీ దళిత, బడుగు బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు.




# బొడ్డు మహేష్ ఫలహారం బండిలో సందడి చేసిన ఎమ్మెల్యేలు

**సికింద్రాబాద్, ఆగస్టు 11 ( సిద్ధిపేట పవర్)**

శ్రావణ మాస బోనాల జాతర ఉత్సవాల సందర్భంగా 12వ సంవత్సరం శ్రీ నల్ల పోచమ్మ గణపతి మహంకాళి అమ్మ ఆలయానికి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఉద్యమకారుడు సీనియర్ నాయకుడు న్యూ బోయగూడా సాయిబాబా ఆలయ అధ్యక్షుడు బొడ్డు మహేష్ తోపాటు మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ తోపాటు కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీ గణేష్ విచ్చేశారు. పలహారం మండలం అమ్మవారికి పూజలు నిర్వహించారు. బొడ్డు మహేష్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తో పాటు శ్రీ గణేష్ ని శాలువాతో సత్కరించారు. వారితోపాటు యువ నాయకుడు తీగుళ్ల రామేశ్వర్ గౌడ్, గాంధీనగర్ పోలీస్ స్టేషన్ సీఐ బోస్ కిరణ్, సెక్టర్ ఎస్.ఐ హరీష్, సీనియర్ పాత్రికేయులు ఈ. చంద్రశేఖర్, పుల్లూరి మహేందర్ విచ్చేశారు. న్యూ బోయిగూడ ప్రధాన రహదారి పై ఏర్పాటుచేసిన రంగురంగుల విద్యుత్ దీపాల కాంతుల టస్కర్ లైటింగ్ ఎల్ఈడి స్క్రీన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోతరాజుల విన్యాసాలు డప్పు చప్పుళ్ళు, ప్యాడ్ బ్యాండ్ వాయిద్యాల మధ్య ఆటపాటలతో ఊరేగింపు సజావుగా ముందుకు సాగింది. దారిలో ఎదురయ్యే ప్రతి అమ్మవారి గుడికి తొట్టెలు కట్టి మొక్కలు తీర్చుకున్నారు. ఫలహార బండి ఊరేగింపులు పాల్గొన్న ప్రతి ఒక్కరికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు ఎస్.వై గిరి, టిఆర్ఎస్ నాయకుడు ఆర్. నరేష్, వినోద్ కుమార్, నరహరి, కుమ్మరి శంకర్, సుధీర్, శ్రీహరి, హరీష్, అంజద్, నారాయణ,కరుణాకర్ (పాండు) యాది, మహేష్గౌడ్, బొడ్డు పరశురాం, దేవేందర్, బొడ్డు నరహరి, సుధాకర్, పి. సురేష్, డి. రాము తో పాటు పెద్ద ఎత్తున భక్తులు యువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ యఫ్ చెక్కు అందజేత

**బీ ఆర్ యస్ నాయకులు చిలుకూరి మధు సుధాన్ రెడ్డి**



సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామానికి చెందిన కొన్నే లక్ష్మి హాస్పిటల్ అధిక ఖర్చులు నిమిత్తము బీ ఆర్ యస్ నాయకులు చిలుకూరి మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకోనిపోగా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మాజీ సీఎం కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు చొరవతో మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్సీ వంటేరు యాదవ్ రెడ్డి మాజీ యఫ్ డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కొండపోచమ్మ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి సకారంతో రూ. 55,500/ మంజూరైయ్యాయి. లబ్ధిదారాలు కొన్నే లక్ష్మి కి మాజీ యఫ్ డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి చిలుకూరి మధు సుధాన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. వీరితో పాటుగా బీ ఆర్ యస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# సిద్ధిపేట కు చేరుకున్న పోడు రైతుల పాదయాత్ర



**43 మంది రైతులకు సిద్దిపేటలో ఆహారం మంచి నీరు, చెప్పులు అందజేసి,ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్.**




**సిద్దిపేట పవర్:**

తమ భూములకు పట్టాలు ఇవ్వాలని రైతులు పట్నం బాట పట్టారు. ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం దిందా గ్రామ పోడు రైతులు చేపట్టిన ఛలో హైదరాబాద్ పాదయాత్ర సోమవారం సిద్దిపేట జిల్లాకు చేరుకుంది. వీరికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ 43 మంది రైతులకు సిద్దిపేటలో ఆహారం మంచి నీరు, చెప్పులు అందజేసి, సిద్దిపేటలో ఆతిధ్యం ఇచ్చి వారి సమస్యలు తెలుసుకున్నరు.